శ్రీనాధ కవి శిరస్సీమ నట్టువ ద్రొక్కు
దీనారములకు మదింపు గట్టి
బాలచంద్రుని లేత పచ్చలపడిబాకు
మొలిపించు యశము గాదెలకు బోసి
యెఱగడ్డపాటిలో నొఱిగిన తెలుగు
మన్నీల శౌర్యంబు మానికల గొలిచి
వేమన్న యోగి గుపిన్న జాలువాకైతే
తులము వేయి వరాలు విలువసెప్పి
భాస్కరుని దానధారా ప్రవాహ సమితి
నబ్దినానధున కిడి వివాహం బొనర్చి
పేరు మోసిన వీర గుంటూరు క్షితికి
సతులోనర్పని యాంధ్ర మానసముగలదె
ఏసకొంచెములేని హృద్యంగమంబైన
సిసలైన తెలుగు రంజిల్లు చోటు
కట్టులో బొట్టులో కడమసీమల యందు
నగ్రతాంబూలంబు నందగు చోటు
ఆజాను బాహువులై కోరమీసాల
మగవారు దండిగా మసలుచోటు
కంటికింపైన చక్కని అందగత్తియ
లింటింట విద్యుత్తులీనుచోటు

ఆవల పల్నాడు కొండవీడివల నిలిచి
జనన మెత్తిన చిరుత బాలునకు కూడ
గురువులై వీరగాధలు గరుపుచోటు
వీర భాషాభిరామ గుంటూరు సీమ

--- గుఱ్ఱం జాషువా

ఏనుగులే గుంపులుగా
తానమాడు పెనుగుంటలు
పెక్కులున్న ఊరుగాన
పేరువచ్చె గుంటూరే !
తెలుగు చోళ మన్నెరికము
వెలుగుచున్న కాలమందు
దండ నాధుడధివసించు
స్థావరమీ గుంటూరే.

తనవైపున గతమందున
కొనసాగిన చరిత నుండి
వివిధ రాజ్య గాధెలెన్నో
వినిపించును గుంటూరే
తన ముంగిట నదిగట్టున
మునుపెన్నడో విలసిల్లిన
విశ్వకళాక్షేత్రమ్మును
వీక్షించెను గుంటూరే

-- ధనీకుల

సీ// రక్తస్రవంతులారక యేరులై పాఱ
సనయమ్ము కత్తినూరిన తలమ్ము
దీర్ఘ రోషమ్ములు తెగక వందల ఏండ్లు
బుసగొట్టి పోరిన పోతుగడ్డ
కవితామతల్లి అక్కఱసక్కఱల దీర్చి
రంగుగా పెంచిన రాజ్యలక్ష్మి
ఆంధ్రసామ్రాజ్యాన కాయుధ్ర పట్టుగా
బావుటావెత్తిన భాగ్యసీమ

హైందవజ్యోతి తేజమ్ము నాఱనీక
వెలుగు వెలయింప జాలిన తెలుగు నగరి
వన్నెసెడి వెలయింప జాలిన తెలుగునగరి
గుండెలవియవె స్వాస్థమ్ము కుదురుగలదె

సీ// శ్రీనాధ కవిరాజ వాణీవిపంచికా
స్రుతసుదాధారలెచ్చోట నలికె
మధురాపురీ బుధప్రధ దూల్చు సోమన్న
సాహితీ సుమములెచ్చటను వలచె
సోమరసంబులో జొనిసి పింగళిమంత్రి
సుకవితా రసమునెచ్చోట పంచె
కారు సూర్యప్పన్న గంటంపు గుజ్జయల్
గడుసు పోకడల నెక్కడును మొరసె
తెలుగు బిడ్డ చిఱువేడి పలుకు నెత్రు
టేర్లు తుకతుకనుడికి పొంగెత్తి పొరల
వీరగీతంబు లెచ్చోట వీను మిగిలె
నదియె పలునాడు దీనికున్నదియె జోడు
--- తుమ్మల